AP 4PG 17 03 2025 MONDAY qxp_Layout 1 16-03-2025 10:56 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
సోమవారం 17 మార్చి 2025

# పొట్టి శ్రీరాములు.. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు సాధకుడు ఘనంగా 125వ జయంతోత్సవ వేడుకలు





ఉరవకొండ , మార్చి 16 (అనంత ప్రభ)
ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సీనియర్ ఎలక్ట్రీషియన్ కుక్కిస్తుల గోపాల్ ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉక్కిసుల గోపాల్ మాట్లాడుతూ ఆయన విశిష్ట సేవలను కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ప్రాణాలర్పించి అమరజీవిగా చరిత్రపుటల్లో మిగిలిపోయారని అభివర్ణించారు.


పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామం.(అప్పట్లో ప్రకాశం జిల్లా ఏర్పడలేదు. కనిగిరి,పడమటిపల్లె నెల్లూరు జిల్లా లో ఉండేవి.) ఇరవై యేళ్ళ వరకు శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసు లోనే జరిగింది. తరువాత బొంబాయిలో శానిటరీ ఇంజనీరింగు చదివారు. తరువాత "గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వే"లో చేరి దాదాపు నాలుగేళ్ళు అక్కడ ఉద్యోగం చేసారు. అతని జీతం నెలకు 250 రూపాయలు.

1928లో వారికి కలిగిన బిడ్డ చనిపోయారు. తరువాత కొద్ది రోజులకే ఆయన భార్య కూడా చనిపోయింది. 25 యేండ్ల వయసు కలిగిన శ్రీరాములు జీవిత సుఖాలపై విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసారు. ఆస్తిపాస్తులను తల్లికి, అన్నదమ్ములకు పంచిపెట్టి, గాంధీజీ అనుయాయిగా సబర్మతి ఆశ్రమం చేరారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారు. 1985లో ప్రచురింప బడిన ఆంధ్ర ఉద్యమం కమిటీ అధ్యయనంలో పొట్టి శ్రీరాములు - మహాత్మా గాంధీల మధ్య అనుబంధం గురించి ఇలా వ్రాయబడింది. - "సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధ కత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు. అతని గురువు ప్రపంచానికే గురువు, సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి. దరిద్ర నారాయణుల ఉద్ధతికి అంకితమైన మహానుభావుడు..... శ్రీరాములు తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ, కులపతి (గాంధీ) ఆదరాన్నీ చూరగొన్నాడు."
గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లోను, ఆంధ్రలో కృష్ణా జిల్లాలోని కొమరవోలులోను గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొమరవోలులో యెర్నేని సుబ్రహ్మణ్యం నెలకొల్పిన గాంధీ ఆశ్రమంలో చేరారు. 1943-1944 లో నెల్లూరు జిల్లాలో చరఖా వ్యాప్తికి కృషిచేసారు. కులమతాల పట్టింపులు లేకుండా ఎవరి ఇంట్లోనైనా భోజనం చేసేవారు. 1946లో నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశంకోసం నిరాహారదీక్ష బూని, సాధించాడు. మరోసారి నిరాహారదీక్ష చేసి, మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసారు. దీని ఫలితంగా వారంలో కనీసం ఒకరోజు హరిజనోద్ధరణకు కృషి చెయ్యవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు ఇచ్చింది.
గాంధీజీకి శ్రీరాములు అంటే ప్రత్యేకమైన అభిమానంతో పాటు అతని మంకుతనం మీద కాస్త చిరాకు కూడా ఉండేవి. శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అనేవాడు. 1946 నవంబరు 25న ఈ గాంధీ శిష్యుడు మద్రాసు ప్రొవిన్సులోని అన్ని దేవాలయాలలోనూ హరిజనులకు ప్రవేశం కల్పించాలని ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. కొద్ది రోజుల్లోనే స్వాంతంత్ర్యం రావచ్చునన్న ఆశాభావంతో కాంగ్రెసు నాయకులు, సభ్యులందరి దృష్టి ఆ స్వాతంత్ర్యోద్యమంపైనే ఉంది. కనుక శ్రీరాములు దీక్షను మానుకోవాలని వారు సూచించినా ఆయన వినకపోయేసరికి ఇక వారు గాంధీని ఆశ్రయించారు. ఎలాగో గాంధీ శ్రీరాములుకు నచ్చజెప్పి దీక్ష విరమింపజేశారు. అప్పుడు మహాత్మా గాంధీ టంగుటూరి ప్రకాశంకు ఇలా వ్రాశారు - "హమ్మయ్య. శ్రీరాములు దీక్ష నువ్వు చెప్పినట్లు విరమించుకోవడం నాకు సంతోషం. దీక్షను మానుకొన్నాక నాకు ఆయన టెలిగ్రామ్ పంపారు. ఆయన ఎంతో దీక్షాపరుడైన ఉద్యమకారుడైనా గాని కాస్త తిక్కమనిషి 1952లో శ్రీరాములు దీక్ష మాన్పించడానికి గాంధీజీ జీవించి లేరు. ఉన్నాగాని ఆంధ్రోద్యమంపై ఆయన కున్న దృఢత్వం అచంచలమైనది.
జీవితం చివరిదశలో నెల్లూరులో ఉంటూ, హరిజనోద్ధరణకు కృషిచేసారు. దీనిగురించిన నినాదాలను అట్టలకు రాసి, మెడకు వేలాడేసుకుని ప్రచారం చేసేవారు. కాళ్ళకు చెప్పులు, తలకు గొడుగు లేకుండా మండుటెండల్లో తిరుగుతూ ప్రచారం చేసే ఆయన్ను పిచ్చివాడనేవారు. ఆ పిచ్చివాడే ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యారు
ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్,చేజాల ప్రభాకర్,మీనుగ రామాంజినేయులు,మీనుగ రవి,ఆటో శీనా, ఆపాద్బాందు మురళి,నవీన్,నూర్,ఈడిగ వేణు,శంకర్ సుదర్శన్,స్కూల్ కమిటీ చైర్మన్ గోపాల్,మోపిడి చంద్ర,పి.సి.రాజు,గంగాధర్ పాల్గొన్నారు

## నాసిరకం విత్తనాలతో పంట నష్టపోయిన రైతన్న

- విత్తన వ్యాపార దుకాణదారులతో బోల్తా
- మరుట్ల-1 లో రైతుకు నకిలీ పుచ్చ విత్తనాలతో మోసం
- 30 టన్నుల దిగుబడి కోల్పోయాం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు శంకరయ్య




కూడేరు, మార్చి 16 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండల పరిధిలోని మరుట్ల-1 వ కాలనీలో రైతు గొల్ల శంకరయ్య కలింగర పంటతో తీవ్రంగా నష్ట పోయినట్లు రైతు వాపోయారు. పంట వేసిన సమయంలో రైతుకు (విత్తనాలు వ్యాపార దుకాణదారులు) నాసిరక విత్తనాలను అంటగట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం ఏజెన్సీ వారు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం నకిలీ విత్తనాలతో రైతును నట్టేట ముంచినట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి వెంటనే రైతును రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన భూమిలో కలింగర పంట సాగు చేశానన్నారు. సుమారు 43 రోజుల వయస్సు ఉన్న కలింగర పంట ను నష్టపోవడం జరిగింది. బి ఎ ఎస్ ఎఫ్ మ్యాక్స్ అనే కంపెనీ విత్తనాన్ని అడగగా పీహెచ్ఎస్ మ్యాక్స్ ప్లస్ - 84 విత్తనం చాలా మంచిదని, మంచి దిగుబడి వస్తుందని విత్తన ఏజెన్సీ వారు నమ్మబలికి రైతును నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలింగర పంట అధిక దిగుబడి వచ్చి ఉంటే 30 టన్నుల వరకు దిగుబడి వచ్చి ఉండేదని, రైతు మనోవేదన చెందారు. ఈ వేసవికాలంలో 15 రూపాయలు కలింగర కాయ ధర పలికేదన్నారు. కళింగర పంటకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో నష్టపోవడం బాధాకరమన్నారు. పంటకు 42 రోజులు వయసు వచ్చిన పూత, కాయలు పడలేదన్నారు. ఒక ఎకరానికి ఒక 1,20,000 పెట్టుబడి పెట్టినట్లు రైతు గొల్ల శంకరయ్య ఆవేదన చెందారు. వ్యవసాయంపై అనేక సంవత్సరాలుగా అవగాహన ఉండే తనకే ఇలా మోసం జరగడం చాలా సిగ్గుచేటు అని రైతు వాపోయారు. ప్రభుత్వానికి సచివాలయ అగ్రికల్చర్ అధికారి తమ పొలాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపాలని రైతు గొల్ల శంకరయ్య విజ్ఞప్తి చేశారు

## ముస్లిం కు రంజాన్ తోఫ్వా అములు చేయాలనీ ముఖ్యమంత్రికి వినతి : దగ్గుపాటి



అనంతపురం, మార్చి 16 (అనంత ప్రభ)
అనంతపురం గతంలో ముస్లిం సోదరులకు రంజాన్ వచ్చిందంటే పండుగ ఘనంగా చేసుకునే విధంగా తోఫా ఇచ్చేవారని.. అయితే గత ఐదేళ్లలో దానిని రద్దు చేశారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రంజాన్ తోఫా తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుల్జర్ పేటలోని మసీదులో టిడిపి మైనార్టీ నాయకుడు ఖలందర్, ఆజాద్ నగర్ లో టిడిపి నాయకుడు నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిచేత ఉపవాస దీక్షలో విరిమింపజేశారు ఆ తర్వాత ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని నగరంలో హిందువులు, ముస్లింలు ఒకరికొకరు సహకరించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముస్లిం సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని అన్నారు. అందుకే రంజాన్ కు వారం ముందే మసీదుల్లో మరమ్మతులు మౌలిక వసతులు కల్పనకు నిధులు ఇచ్చారన్నారు. నగరంలోని మసీదుల్లో మౌలిక వసతుల కల్పన చేసే విధంగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ఐదేళ్లలో ముస్లింలకు ఇచ్చే అనేక పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే మళ్ళీ ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి వారి సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీడీపి మైనార్టీ విభాగ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మంత్రి సత్య కుమార్



ధర్మవరం, మార్చి 16 (అనంత ప్రభ)
ధర్మవరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 124వ జయంతిని పురస్కరించుకుని, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యకుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన పొట్టి శ్రీరాములు గారి త్యాగం కారణంగా మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు తమ ప్రాణాలను అర్పించి, 56 రోజుల నిరాహార దీక్ష అనంతరం అమరత్వాన్ని పొందిన పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని అన్నారు. శ్రీరాములు గారి త్యాగం యువతకు ప్రేరణ అని, సమాజ సేవ కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబ్లేస్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, అంబటి సతీష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, శ్యామ్రావు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, శంకర్ చంద్ర శేఖర్, అంగజలా రాజశేఖర, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కుంచపు నరప్ప, గుండ పుల్లయ్య, జింక రామాంజనేయులు, చంద్రమౌళి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30 మసీదుల ఇమామ్లకు 6500రూ మరియు మోజన్లకు 3500రూ రంజాన్ కానుకగా ఇచ్చిన ఫయాజ్ భాషా





తాడిపత్రి, మార్చి 16 (అనంత ప్రభ)
తాడిపత్రిలోని ఫయాజ్ భాష స్వగృహమునందు తాడిపత్రి లోని దాదాపు 30 మసీదుల ఇమామ్లకు 6500 మరియు మోజన్లకు 3500 ఒక జత గుడ్డలు శాలువా కప్పి సత్కరించి రంజాన్ కానుకగా ఇచ్చిన ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా
ఈ సందర్భంగా ఫయాజ్ భాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రంజాన్ కానుకలు ఇవ్వడం జరిగింది అన్నారు అలాగే ఫయాజ్ భాష ట్రస్ట్ ల్యాబ్ నందు ఇప్పటి వరకు షుగర్ బిపి మరిరు గర్భిణీ స్త్రీ లకు ఉచితంగా పరీక్షలు చేస్తున్నారు ఇప్పటి నుంచి తాడిపత్రి లో ని అన్ని మాస్జిద్ ల ఇమామ్లకు మౌజాన్ లకు ల్యాబ్ లో అందుబాటులో ఉన్న ప్రతి పరీక్ష ఉచితం గా నిర్వహిస్తాం అని తెలిపారు అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలియజేసారు....

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి



యాడికి, మార్చి 16 (అనంత ప్రభ)
నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలని పి హెచ్ ఆర్ సి మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కుమ్మెత రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్షా సమయం ఇది, ప్రశాంతంగా ఉండండి సమయాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో పరీక్ష పూర్తి చేయాలని, ఈ పరీక్షా కాలంలో సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున తగినంత మంచినీళ్లు కూడా తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ పరీక్ష సమయంలో వారికి ధైర్యం చెబుతూ మానసికంగా దృఢంగా ఉండేటట్లు చేయాలని తెలిపారు. యాడికి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



యాడికి, మార్చి 16 (అనంత ప్రభ)
యాడికిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, పురోహితుడు దత్తస్వామి చేతుల మీదుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేమని అన్నారు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి అహింస ద్వారా రాష్ట్ర అవతరణ కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం పవన్ కుమార్, మద్దాల విశ్వనాథ్, డాక్టర్ రవి, నాగరాజు, శేఖర్, చంద్రశేఖర్, ప్రదీప్ తదితర ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లకు సిద్ధం



యాడికి, మార్చి 16 (అనంత ప్రభ)
నేటి నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి కాశప్ప ఒక ప్రకటనలో తెలిపారు. యాడికి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు పరీక్షా కేంద్రాలలో 742 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ, బి రెండు సెంటర్లు, వాగ్దేవి హై స్కూల్ లో ఒక సెంటర్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేశామని, కావున విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాయాలని తెలిపారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



యాడికి, మార్చి 16 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు లయన్స్ క్లబ్ నందు ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు నెల్లూరు జిల్లాలోని పడమటి పల్లె అనే గ్రామంలో 1901 సంవత్సరంలో జన్మించారని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవిగా కీర్తి పొందారని, ఆయన పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, మహనీయుడు పొట్టి శ్రీరాములును స్మరించుకోవలసిన అవసరం ప్రతి ఆంధ్రుడు మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, లయన్ సత్యనారాయణ, లయన్ కులశేఖర్, లయన్ ఇస్మాయిల్, లయన్ రాము, లయన్ కె ఎల్ ఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మయూర వాహనంపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



యాడికి, మార్చి 16 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి మయూర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం వేకువ జాముననే ఆలయంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను మయూర వాహనంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, మార్చి 16 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇవాళ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యానీ అందిస్తూ ఇవాళ ఒక్కరోజే ఎల్ వో సి లు గాని లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగింది దీనికి ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాలు గాలికి వదిలేసి మౌలిక సదుపాయాలు గాలికి వదిలేసి ఆరోగ్య వ్యవస్థను అంతా భ్రష్టు పట్టించారు అని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జివి శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్,అంబటి సతీష్,తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు వసతులు సౌకర్యాలు కల్పించాలి టీ. ఆర్.ఎస్.ఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సూఫీ కరీం



ఉరవకొండ , మార్చి 16 (అనంత ప్రభ)
రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 వ తేదీ నుండి ప్రారంభమయ్యే 2024- 2025 విద్య సంవత్సరము లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు కు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం విజ్ఞప్తి చేశారు జిల్లా వ్యాప్తంగా ఉన్న పరీక్ష కేంద్రాల్లో ఎండల దృష్టిలో ఉంచుకుని త్రాగు నీరు సౌకర్యం కనిపించాలి మరియు బెంచెస్ సౌకర్యం కల్పించాలి. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జురాక్స్ సెంటర్ల ను మూసివేయాలి. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను గ్రామాల నుండి సకాలంలో పరీక్ష సమయానికి నడపాలి. మాస్ కాపింగ్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు

# అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న యం.ఆదినారాయణ



శింగనమల, మార్చి 16 (అనంత ప్రభ)
అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, మరియు జిల్లా అధికారులు పాల్గొన్న కార్యక్రమంలో యం.ఆదినారాయణ మాట్లాడుతూ..
మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేపింది.
రోజుకూ ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా, శ్రీరాములులో మనోధైర్యం మాత్రం మరింత పెరుగుతుండేది. తన ఆరోగ్యానికి ఏమీ డోకాలేదని ఆయన ఉత్తరాల్లో పదే పదే చెప్పేవారు. నవంబరు 27వ తేదీ నాటికి శ్రీరాములు ఇంట్లోనే కొద్దికొద్దిగా తిరుగుతూ అవసరాన్ని బట్టి మాట్లాడుతుండేవాడు. ఆ తర్వాత అతని ఆరోగ్యం క్రమంగా క్షీణించసాగింది. వార్తా పత్రికల్లో ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తమయ్యేది. డాకర్లు వచ్చి రక్త పరీక్షలు కూడా చేశారు. నిద్రపోయే సమయంలో తప్పితే ఆయనకు ఎల్లప్పుడూ నోట్లో లాలాజలం కారుతుండేది. నిమిష నిమిషానికి చొంగ కారుతుండేది. తరచూ వాంతులు అయ్యేవి. ఎక్కిళ్ళు, తుమ్ములు వచ్చేవి. అప్పటికే ఆయన అలసిపోవడం... పైగా వాంతులు, తుమ్ములతో మరింత కష్టంగా ఉండేదన్నారు అని ఆయన జీవిత చరిత్ర పుస్తకంలో తెలుసుకున్నామన్నారు

# వధువుకు బంగారు తాళిబొట్టు అందజేసిన వైసిపి నాయకుడు దాసరి.వెంకటరమణ



శింగనమల, మార్చి 16 (అనంత ప్రభ)
సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామానికి చెందిన మల్లెపూల చిన్న ఎర్రన్న లక్ష్మక్క వారి కుమారుడు నాగార్జున సందర్భంగా వధువుకి మంగళసూత్రం మరియు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగులగుడం వెంకటరమణ

గ్రామంలో ఎస్సీ కాలనీలో జరుగుతున్న వివాహానికి హాజరయ్యారు అనంతరం వధువు మామ కు బంగారు మంగళసూత్రం 10 వేల రూపాయలు ఆర్థిక సహా-యం అందజేశారు అలానే నూతన వధూవరులని ఆశీర్వదించారు వారి వైవాహక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా తన వంతు సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు
ఈ కార్యక్రమంలో చిన్న జలాల్పురం కృష్ణ నాగులగుడం అనంతగిరి రెడ్డి శరత్ మల్లీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# గర్సుతోలారు బిచదును మరిచారు సాగుకు ఇబ్బంది అంటున్న రైతు



శింగనమల, మార్చి 16 (అనంత ప్రభ)
సింగనమల.మండల పరిధిలోని జులా కాలువ గ్రామ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 375 -1 విస్తీర్ణం 3' 95 సెంట్లు స్థలంలో నేషనల్ హైవే పనులు చేస్తున్న వారు గర్సు తోలుకొని చదును చేయిస్తామని నమ్మబలికి తోలుకున్న తర్వాత అటువైపు కన్నెత్తి చూడకుండా ఎన్నిసార్లు వారి చుట్టూ తిరిగిన స్పందించడం లేదని ఆదివారంవిలేకరుల సమావేశంలో వాపోయారు పొలం చదును చేయిస్తే పంట పెట్టుకుని పండించుకోవడానికి జీవించడానికి అనుకూలంగా ఉంటుందని లేనిపక్షంలో ఆత్మహత్య శరణమని రైతు చంద్రశేఖర్,తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఎస్ ఎమ్ ఎల్ 1 చదును చేయకుండా వదిలేసిన మట్టిని చూపుతున్న రైతు




# స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన పిహెచ్సి డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి




ధర్మవరం, మార్చి 16 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇవాళ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యానీ అందిస్తూ ఇవాళ ఒక్కరోజే ఎల్ వో సి లు గాని లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగింది దీనికి ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస-

# పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు



ఆత్మకూరు, మార్చి 16 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవ-స్థానం నందు తేది 17-3-2025 , సోమవారం ఉదయం 9 గంటలకు దేవ-స్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు హిందు దేవదాయ ధర్మదాయ శాఖ, అధికారుల సమక్షంలో హుండీ లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనువారు సాంప్రదాయ దు-స్తులు ( పంచ ,కండువా ) ధరించి పాల్గొనవలసినదిగా కొరడమైనది

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు



కూడేరు, మార్చి 16 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు మండల విద్యాధికారులు మొహమ్మద్ గౌస్,సాయి కృష్ణ తెలిపారు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, విద్యార్థులు 9 గంటలకు పరీక్ష హాల్లో ఉండాలని తెలిపారు, విద్యార్థులకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్స్, అనుమతి లేదని తెలిపారు, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయలని తెలిపారు, పరీక్షా సెంటర్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు, పరీక్ష సెంటర్ చుట్టూ ఉన్నా జిరాక్స్ సెంటర్లు పూర్తిగా మూసివేయాలని తెలిపారు, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తప్పకుండా దగ్గర ఉంచుకోవాలని అయన అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లు వ్రాయు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ. 100% ఉత్తీర్ణత సాధిస్తామని ఆశ భావాన్ని వ్యక్తపరిచారు

# మద్దెలచెరువు సర్పంచు జుట్టు ఆక్కులప్ప కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



కనగానపల్లి, మార్చి 16 (అనంత ప్రభ)
కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జుట్టు అక్కులప్ప ఆదివారం రోజున తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మద్దెలచెర-ువు గ్రామానికి చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



కూడేరు, మార్చి 16 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఒక యువ రైతు అమర్నాథ్ (25)ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు అందజేసిన వివరాల మేరకు అమర్నాథ్ వ్యవసాయంతో పాటు కూలీ పనులకు వెళ్లడం మరియు పశువుల కాపరిగా జీవనం సాగించేవాడని గతంలో 20000 అప్పుచేసి వడ్డీలు పెరిగిపోయి దాదాపుగా రెండున్నర లక్ష వరకు పెరగడంతో అప్పు ఎలా తీర్చాలో అర్థం కాక మనస్తపం చెంది శనివారం రాత్రి సొంత నివాసంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య భవాని కుటుంబ సభ్యులు అందరూ ఆరుబయట నిద్రించగా అమర్నాథ్ మంచి నిద్ర సమయంలో ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకున్నాడు. ఆదివారం రోజు తెల్లవారుజామున తలుపులు తీసి చూస్తే అమర్నాథ్ ఉరివేసుకొని వేలాడుతుండడం చూసి కుటుంబం కన్నీరు మున్నీరయింది స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ చేసి జరిగిన సంగతి పోలీసులకు తెలియజేశారు. పోలీసులు బాడీని పోస్టుమార్టంకి తరలించారు.

AP 4PG 17 03 2025 MONDAY qxp_Layout 1 16-03-2025 10:56 PM Page 3









## డయాబెటిస్ రోగుల కోసమే ఈ తియ్యని పాయసం రెసిపి



డయాబెటిస్ రోగులు టేస్టీ పాయసాలకు దూరంగా ఉండాల్సిందేనా? జీవితాంతం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. ఇలా తీయడి పాయసాలు తయారుచేసుకుని తినవచ్చు. వీటిని తినడం వల్ల స్వీట్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. స్వీట్ క్రేవింగ్స్ కూడా తీరుతాయి. వీటిని తయారుచేయడం చాలా సులువు. పైగా ఇందులో చక్కెర, బెల్లం వంటివి వినియోగించము. కాబట్టి ఆరోగ్యం కూడా.

కావాల్సిన పదార్థాలు

పాలు - రెండు కప్పులు
కుంకుమ పువ్వు - అయిదు రేకులు
ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలు - మూడు టీస్పూన్లు
బియ్యం - పావు కప్పు
పిస్తాలు - నాలుగు
యాలకుల పొడి - అర స్పూను

తయారీ ఇలా

1. పాలు ముందుగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.
2. బియ్యాన్ని ముందుగానే మూడు గంటల పాలూ నానబెట్టాలి. వాటిని నీళ్ల వడకట్టి మెత్తగా రుబ్బుకోవాలి.
3. చిన్న గిన్నెలో పాలు వేసి, కుంకుమ పూలను నానబెట్టాలి.
4. పిస్తా పప్పును తరగి పక్కన పెట్టుకోవాలి.
5. మరిగించిన పాలను గిన్నెలో వేసి స్టవ్ మీద పెట్టుకోవాలి.
6. చిన్న మంటపై ఉడికించాలి. అందులో బియ్యం పేస్టును వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి.
7. అందులో పచ్చి యాలకుల పొడి కూడా వేసి కలపాలి.
8. ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలను మెత్తటి పేస్టులా చేసి వాటిని వేసి కలపాలి. చిక్కని పాయసంలా అయ్యాక స్టవ్ కట్టేయాలి.
9. పిస్తా పప్పును సన్నగా తరిగి పైన చల్లుకోవాలి. టేస్టీ పాయసం రెడీ అయినట్టే.

## వేసవిలో ఇన్నమేషన్ తగ్గించే మూలికలు ఇవే..!

వేసవి కాలం ఇన్‌ఫ్లమేషన్ సీజన్. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.. ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. ఇది ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది. మన శరీరంలో వాపు, మంట కారణంగా కడుపులో సమస్యలు, అలర్జీలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. మన శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను తగ్గించడానికి.. అనేక శక్తివంతమైన మూలికలు, సుగంధ ద్రవ్యాలు సహాయపడతాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడటంతో పాటు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఈ వేసవిలో మీ ఆరోగ్యానికి మేలు చేసే మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పసుపు..

పసుపులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో పసుపును వినియోగిస్తారు. కర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఇన్నమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పసుపు కీళ్లనొప్పులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి సమస్యల్లో వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది. మీరూ తీసుకునే ఆహారం, పానీయాలలో పసుపు తీసుకుంటే మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

అల్లం..

అల్లం అద్భుతమైన హెర్బ్. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్‌లో యాంటీ ఇన్నమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పి, వాపు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అల్లంలోని ఔషధ గుణాలు.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, పొట్టకు ఉపశమనం కలిగిస్తుంది. వేసవికాలంలో మీ ఆహారంలో మసాలాగా అల్లాన్ని తీసుకుంటే మంచిది. అల్లం టీ తాగినా మంచిదే.

దాల్చిన చెక్క..

దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. దీనిని ఓట్ మీల్, స్మూతీస్, వంటల్లో మసాలాగా దాల్చిన చెక్కను తీసుకోండి.

ఈ మూలికలతో.. శరీరంలో మంట, వాపు తగ్గుతాయి..!

వెల్లుల్లి..

వెల్లుల్లిలో శక్తివంతమైన యాంటీ ఇన్నమేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి మీ డైట్‌లో చేర్చుకుంటే శరీరంలో ఇన్నమేషన్ తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇన్నమేషన్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని వంటల్లో వేసుకుని తీసుకోవచ్చు, పచ్చిగా తిన్నా మంచిదే.

రోజ్మేరీ..

రోజ్మేరీని మెడిటరేనియన్ వంటకాలలో ఎక్కువగా వాడుతూ ఉంటారు. రోజ్మేరీలో రోస్మరినిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్నమేటరీ సమ్మేళనం. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరచి, జీర్ణక్రియను ప్రోత్సహిస్తోంది.

తులసి

తులసిలో ఇటాలియన్ వంటకాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇందులో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది, దీనికి యాంటీ ఇన్నమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. . దీనిని సలాడ్‌లలో మసాలాగా, పాస్తాలో వేసుకుని తినొచ్చు. ఉదయం పూట నాలుగు ఆకులు తిన్నా మంచిదే.



## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..

నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె రాయండి. తేనెలోని యాంటీమైక్రోబియల్ గుణాలు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..

శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..

నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

## ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!

ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.

తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.

ఈ లాభాలు ఉంటాయి..

తిప్పతీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్‌ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు.
తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.



# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోందీ ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్ముందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న పెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..


ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com